## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**చేగుంట, డిసెంబర్ 5 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో చెంది భారతి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ యూవ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్. 75/.కిలోల బియ్యం .అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురువారం
5-12-2024
1 PM

www.siridaily.com
తెలుగు దినపత్రిక
సిరి
...People Voice

https://epaper.siridaily.com email: siridailynews@gmail.com, facebook.com/siridailynews, x.com/siridailynews



**మాజీ మంత్రి హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, శ్రీనివాస్, ఇతర నాయకులు శంకర్ నాయక్, బిఆర్ ఎస్ నాయకులను పెది సుదర్శన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీసు స్టేషన్ తరలించిన నేపథ్యంలో పెదసంఖ్యలో గచ్చిబౌలి పోలీసు స్టేషన్ కు తరలి వస్తున్న బీఆర్ ఎస్ యకులు, కార్య కర్తలు**

ప్రతినిధి (సిరి న్యూస్)



# దామోదర్ రాజనర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నీలం మధు..





**నారాయణఖేడ్, డిసెంబర్ 5 (సిరి న్):** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సిమాకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం సంగారెడ్డి లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించారు. ఎమ్మెల్యే వెంట నారాయ ణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బి రాజు, పండరి రెడ్డి తదితరులు ఉన్నారు.

**మంత్రి దామోదర రాజ నరసింహ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు..**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదరని కలిసి పుష్పగుచ్చమిచ్చి పుట్టినరోజు విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ గారు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్య శాఖలో తనదైన ముద్రను వేస్తున్నారని కొనియాడారు.

### బాలా మేళ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 5(సిరి న్యూస్):** ఈరోజు నర్సాపూర్ పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ యాదవ్ ఫంక్షన్ హాల్ లో ప్రాజెక్ట్ నర్సాపూర్ బాలా మేళ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు *నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారు మరియు మండల పార్టీ అధ్యక్షుడు, శేఖర్ RDEO మైపాల్ గారు DWO, స్వరూప రాథోడ్ గారు CDPO హేమ భార్గవి గారు MRO శ్రీనివాసరావు ,గారు MPDO ,మధులత గారు కమిషనర్, రామకృష్ణారావు గారు మేనేజర్ మధుసూదన్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, సల్ల మురళి వార్డ్ ఆఫీసర్ రాములు పరశురాం రెడ్డి మహేందర్ రెడ్డి, రాజు అంగన్వాడి టీచర్స్ అన్నపూర్ణ, మంజుల రేణుక స్వాతి, మౌనిక నాయకులు జ్ఞానేశ్వర్ ప్రసాద్ సద్దాం వినయ్ సైఫ్ అలీ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





### ఘనంగా మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడకలు



**కొల్చారం, డిసెంబర్ 5(సిరి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సంగాయిపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో హెల్త్ మినిస్టర్ జన్మదిన వేడుకలుతెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు వేడుకలు సంగాయిపేట కాంగ్రెస్ పార్టీ తరపున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రంగంపేట ప్రాథమిక హాస్పిటల్లో పండ్ల పంపిణీ చేసి అనంతరం సంగాయపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంగన్న ఆగం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మరియు బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జి. యోహాన్ గార్లు మాట్లాడుతూ సమాజంలో ధనికులకు కావచ్చు పేదవారికి కావచ్చు మధ్యతరగతి వారికి కావచ్చు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం చాలా ముఖ్యమైనది అలాంటి శాఖకు ఒక నిమ్న వర్గాల నుండి దళిత వర్గానికి చెందిన వ్యక్తి బాధ్యత వహించడం చాలా సంతోషం ఎందుకంటే ఒక పేదవాని ఆరోగ్యం ఒక పేద వర్గానికి చెందిన నాయకుడికి బాగా తెలుసు కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ బాధ్యతను వారికి అప్పగించడం అర్హనీయం అలాంటి వ్యక్తి జన్మదిన ఈరోజు సంగాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకోవాలని చాలా సంతోషకరం అని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బద్య నాయక్ ఎం నవాజ్ రెడ్డి వై వెంకట్ రెడ్డి వంగల సంజీవరెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పి ఎల్ రాజ్ మాజీ కొల్చారం మండల యూత్ అధ్యక్షులు దర్జీ రాజు టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్ గారి కృష్ణ మాదిగ నాయకులు చిన్నిగారి బాలరాజ్ సిహెచ్ ప్రతాప్ కొజ్జాపురం దేవయ్య పుర్ర లక్ష్మయ్య పెద్ద లింగన్న గారి బాలయ్య ఊరడి రాజ మల్లేశం బురిగళ్ళ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.